శ్రీమత్పరమేశ్వరాయనమః.

ద్వారక వేంకటేశ్వర శతకము.

ఇది

మంత్రిలు నరసింహకవిగారిచే విరచితమై

అమలాపురం. శ్రీదేవిశెట్టి బసవన్నగారు వ్రాసిన ప్రతినిబట్టి

ఏలూరు, కొండగుంటూరి నాగభూషణకవిగారిచే

తిరిగి వ్రాయంబడి,

శ్రీయుత కొండూరి నారాయణరావు, గరిగ మాణిక్యంగార్ల

ద్రవ్యసహాయంబున

ఏలూరు,

రామా ముద్రాక్షరశాలయందచ్చు వేయించబడి,

ప్రకటింపంబడియె.

ప్రథమకూర్పు ౧౦౦౦ ప్రతులు.

శ్రీమత్పరమేశ్వరాయనమః.

ద్వారక వేంకటేశ్వర శతకము

:O:

ఉ. శ్రీలలనేశ మీకృప ర ♦ చించెద మామక వాక్ప్రసూనముల్
మాలికగా నొనర్చియు స ♦ మర్పణ జేసెద మీకు సత్యవా
వాసిల సత్కవీంద్రులను ♦ సారెకు సన్నుతులాచరించెదన్
పాలితభక్త దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా.

ఉ. పెట్టెద నర్ఘ్యపుష్పములు ♦ ప్రీతిగ మీపదపద్మయుగ్మమున్
బట్టెద నష్టదోషములు ♦ బాయుటకై యొనరింతు నీస్మృతిన్
మట్టెద నాదుపాపములు ♦ మాన్పుటకై యమకింకరాదులన్
గొట్టెద ముక్తికాంతగను ♦ గోరుటకు ద్వారక వేంకటేశ్వరా.

ఉ. మంత్రినిగాను తంత్రి నృప ♦ మాన్యుడ గాను స్వగోత్రపౌత్ర స్వా
తంత్రుడ గాను నాత్మజుడ ♦ నెన్నమతిన్ నరసింహయాఖ్యుడన్
మంత్రము లేమియు న్నెరుగ ♦ మస్తుడ తావక నామకీర్తనల్
మంత్రముగా బఠించెదను ♦ మాయికి ద్వారక వేంకటేశ్వరా.

ఉ. జ్ఞానము లేనిజీవి నిఘ ♦ నతఁనాయుంగిని యీవి రాజస

చం. జలములులేనియేరు బుధ ♦ సత్తములుండని యూరుసత్యముల్
బలుకనినోరు సస్యముల ♦ పైబ్రవహించనినీరు సారెకున్
గులసతితోటిపోరు పటు ♦ కోవెలలేని వనంబుసౌరు నిన్
దలపనివారు ధారుణి వృ ♦ థాయగుద్వారక వేంకటేశ్వరా. ౫

చ. చిరిగిన చొక్క వాసనలు ♦ జెందనిబుక్క నిరర్థకంబుగా
మొరిగిన కుక్క వ్రాత తుద ♦ ముట్టనిలెక్క మెరుంగు నిప్పులం
గరగని లక్క చాలనవ ♦ కత్తికి లొంగని పోకచెక్క బల్
మురిగిన తోలుపక్క తుద ♦ ముట్టదు ద్వారక వేంకటేశ్వరా. ౬

ఉ. కూరిమిలేనియాలు సమ ♦ కూడని ముత్యసరాలు పాపసం
చారికిజేయుమేలు బుధ ♦ సత్తములుండని ప్రోలు నీటిపై
జేరినవ్రాలు వాసనలు ♦ జెందనిపూలు నిరర్థకంబయా
వారిజనాభ దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౭

చ. పిలువనివిందు చాలవల ♦ పించని యింతులపొందు రోగముల్
దెలియనిమందు రచ్చలను ♦ తెంచనివిద్య పసందు సస్యముల్
మొలవనిక్రిందు భక్తినిను ♦ బూజలుసేయని చిత్తమెందుకో
జలజదళాక్షయోగమ వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౮

ఉ. ధర్మములేని విత్తమును ♦ దైవవశంబునగాని యత్నమున్
దుర్మతిసేయుదత్తమును ♦ దుర్జన సంగతి గూడుచిత్తమున్
ఓర్మియులేని సత్త్వమును ♦ యుత్తమ జాతియుగాని రత్నమున్
గూర్మియులేని పత్నియును ♦ గూడదు ద్వారక వేంకటేశ్వరా. ౯

ఉ. దాతకులోభికీడు వసు ♦ ధాధిపునొద్దను చాడికీడు దు
ర్జాతిని నమ్మకీడు పని ♦ సల్పని బానిసకీడు యూరిలో

ఘాతకుడున్నకీడు రసి ♦ కత్వమెరుంగని యీవికీడయా
పాతక నాశభక్తజన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౧౦

ఉ. పాతకులున్నచోట బహు ♦ బాధలుగల్గినచోటసంతత
ఖ్యాతియులేనిచోట మ ♦ ర్యాదలెరుంగనిచోట సత్యసం
ఘాతములేనిచోట ఫల ♦ ఘాతకులుండెడుచోట సాధులే
రీతినినిల్తురో నరహ ♦ రీహరి ద్వారక వేంకటేశ్వరా. ౧౧

చ. పరసతితోటికూరిమియు ♦ బాంధవవర్గముతోటి వైరమున్
గురువులతోటిజేరమును ♦ గ్రామరులతోటివిచారమున్ హరి
స్మరణులతోటిబీరమును ♦ సజ్జనులెప్పుడు సల్పరాదయా
సరసిజనాభ యాగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౧౨

ఉ. సత్యముదప్పుచోట జన ♦ సమ్మతిదప్పినచోట సాధునాం
గత్యములేనిచోట తన ♦ కాంక్షలెరుంగనిచోట బంధుసా
హిత్యములేనిచోట రుణ ♦ మివ్వగజాలనిచోట నెప్పుడున్
నిత్యమునిల్వరాదు యిది ♦ నిక్కము ద్వారక వేంకటేశ్వరా. ౧౩

చం. కలగనిమేలుచాలనిసి ♦ ఘాలుసుగంధములేనిపూలు పి
క్కలజవలేనిమేలు తుర ♦ గాలు మృదుత్వములేనిస్త్రీలు దా
వలువనియాలు బూరుగ ♦ లాలు దలంప నిరర్థకంబయా
జలజదళాక్ష యాగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౧౪

ఉ. హీనునితో నుదారగుణ ♦ హీనునితో గులహీనుతోదయా
హీనునితో బుధానుమతి ♦ హీనునితోగుణ హీనుతోసదా
దానవిహీనుతో సకల ♦ ధర్మవిహీనుతో మానహీనుతో
హాసిసుమీ జరింపగ జ ♦ నావన ద్వారక వేంకటేశ్వరా. ౧౫

ఉ. దూరమునున్న గర్వమున ♦ దూగుచునున్న జలాంతరంబునం
దూరుచునున్న గోపమున ♦ దూలుచునున్న సహాయినున్న సం
స్కారము జేయుచున్న తరు ♦ శాఖలనున్న బుధాళికిన్నమ
స్కారము జేయరాదు సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౧౬

ఉ. ఏలినవానితో తను వ ♦ రించనియింతితో బ్రజ్వలాగ్నితో
బాలులతో దురంత మను ♦ పానులతో దన యాయుధంబుతో
గూఢులతో విరోధులను ♦ గూడినవారితో సూచకాళితో
జాలయతీంద్రుడైనగోటి సర ♦ సంబులు గూడవు వేంకటేశ్వరా. ౧౭

ఉ. ఇవ్వకకీర్తి లేదు వల ♦ పించక నింతికి యింపులేదు య
ప్పివ్వక వాదు రాదు కల ♦ హించిన వైరుల సంగరస్థలిన్
రువ్వక వాడిలేదు శర ♦ లో కొడుకబ్బక ముక్తిలేదయా
ఎవ్వరికైన పద్ధతి బు ♦ ధేశ్వర ద్వారక వేంకటేశ్వరా. ౧౮

ఉ. యిల్లుసుమీ ఘనాయుషము ♦ యిల్లుసుమీ గుణాకరముంగనం
గల్లసుమీ సతీసుతులు ♦ గాదుసుమీ దురాత్మమైత్రియున్
దల్లిసుమీ తలంప దన ♦ దైవము వారలకెల్ల శ్రీమనో
వల్లభ నీవెదిక్కు ఘని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౧౯

చ. పరిమళహీనమౌ సునుము ♦ ప్రాజ్ఞులు మెచ్చనివిద్య కాముకీ
విరహితమైన గేహమర ♦ విందవిహీన సరోవరంబు కా
పురుషుని సేవనంబు శివ ♦ బూజలొనర్చని చేతులున్ సుధీ
వరపరిశూన్యమౌ సభలు ♦ వ్యర్థము ద్వారక వేంకటేశ్వరా. ౨౦

ఉ. వంచెడువానినింగవిని ♦ వైద్యుని మంత్రిని మంత్రవాదినిం
గొండెముజెప్పువాని నపు - గూడినవాని మహాధనీకునిన్

మండలమేలువాని దన ♦ మర్మమెఱింగిన వారితోడనే
ఖండితమాడరాదు కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా.

ఉ. కారము లేనికూర యుప ♦ కారము లేని మనుష్యుఁడాది యోం
కారము లేనిమంత్రి మఘ ♦ కారము లేని ప్రతిజ్ఞ వాక్యము
త్కారము లేని వేశ్యగుణ ♦ కారము లేనటువంటిలెక్క శ్రీ
కారము లేని వ్రాతకొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౨౨

చ. కుదురుగ లేనిబుట్ట యతి ♦ కూర్మివహించని చెట్టపెచ్చుగా
నుదకము లేనికట్ట తరి ♦ వచ్చిన మొల్వని విత్తుగట్టపై
సదనము లేనిమెట్టస ♦ జాలనిబట్టని రద్ధకంబయా
సదమలనీలదేహ సుని ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౩

ఉ. కారము లేనియుప్పు సగ ♦ పాలికి జేసినమెప్పు సుందరా
కారము లేని కొప్పు కల ♦ కాలము వేయని పుష్పకప్పు సం
సారికి నిష్వనప్పు జన ♦ సమ్మతిదప్పిన మెప్పుగూరలో
గారము లేని చొప్పు కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౨౪

ఉ. స్నానమదేల గద్దరుకు ♦ సంధ్యజపంబులు జ్ఞానికేల స్వ
స్థానమదేల యోగికిని ♦ సంపదయేల నపుత్రవంతుకున్
మానమదేల హీనునకు ♦ మన్ననలేల వితంతుజాణకున్
దీనశరణ్య గణ్య జగ ♦ దీశ్వర ద్వారక వేంకటేశ్వరా. ౨౫

ఉ. సత్తువలేని పోటు దన ♦ సత్వమెఱుంగని దాటు చేతిలో
బత్తెము లేనిపాటు ధర ♦ పాటిమెఱుంగని విత్తునాటు సం
పత్తియులేనినీటు నిజ ♦ పత్నిగయు లేని గృహంబుదీటునా
రిత్తగదయ్య శ్రీ నరహ ♦ రీహరి ద్వారక వేంకటేశ్వరా. ౨౬

ఉ. వానలు లేని సైరు బల ♦ వంతుని గల్వని బారు పౌరుష
జ్ఞానము లేని వారు ప్రభు ♦ సమ్మతి లేని ప్రధాని తీరు స్వ
స్థానము లేని వారు నవు ♦ దార్యము లేని గుణంబు సారు స్వా
ధీనము లేని యూరు కడ ♦ తేరదు ద్వారక వేంకటేశ్వరా. ౨౭

చ. సరసము వంటి నీతి కడు ♦ సత్యవచస్స్మృతి వంటి నీతి భూ
సుర మహిమ వంటి జాతి పరి ♦ శోభిత వజ్రము వంటి హేతి యా
దరసము వంటి భూతి వసు ♦ ధన్ సరిలేదు గదయ్య అయ్య యో
పరమకృపాసముద్ర జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౨౮

ఉ. మానిని వంటి సౌఖ్యమును ♦ మానము వంటి ధనంబు నాత్మ సు
జ్ఞానము వంటి యోగము మ ♦ హాశన దానము వంటి దానమున్
స్నానము వంటి సుస్థియును ♦ శాంతము వంటి గుణంబు దేవతా
గానము వంటి విద్య మరి ♦ గానము ద్వారక వేంకటేశ్వరా. ౨౯

చ. ఉడకని పప్పు వక్షికిని ♦ యోగులకిచ్చిన యప్పు పాశికిన్
బెడసిన కొప్పు దుష్టుల క ♦ భీష్టము లిచ్చిన మెప్పు నోటికిన్
విడియము లేని కప్పు గతి ♦ పిస్యునితెప్పు నిరర్థకంబయా
జడధిశయాన యోగమ వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౩౦

చ. కనుగొనలేని చూపు దన ♦ కన్నులకింపును గాని రూపు జ
వ్వనమును లేని యేపు బల ♦ వంతము దప్పిన నైపు చంద్రవ
ర్తనమును లేని మాపు వర ♦ ధర్మమెరుంగని ప్రాపదేల యో
వనజదళాక్ష యోగమ వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౩౦

ఉ. బేరము లేకునే పరుల ♦ భిక్షము లెన్నుట లేకనే బలో
త్కారము మూకనే పసిడి ♦ తాటకు చాయలు కౌకనేయలం

కారముకోకనే సకల ♦ కార్యములున్ సమకూరు పోకనే
వారిజనాభదుష్కృత ని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౩౨

ఉ. మెచ్చనిమాట గాయకులు ♦ మెచ్చనిపాట ప్రభుస్థలంబులన్
మెచ్చనియాట యాచకులు ♦ మెచ్చనిపేట నృపాలశేఖరుల్
మెచ్చనికోట కీరములు ♦ మెచ్చనితోట నిరర్థకంబయా
అచ్యుతవామనాశ్రిత జ ♦ నావన ద్వారక వేంకటేశ్వరా. ౩౩

చ. తెలియనివాని వ్రాలు జగ ♦ తింరణభీరునిచేతివాలు భూ
తలమున లేనిచేలు సతి ♦ దంభునకిచ్చువరాలు జన్మ స
ద్ఫలితముగానిమేలు బహు ♦ భాధలుగల్గిన ప్రోలు సీరముల్
గలిగినపాలు యెందుకొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౩౪

ఉ. వాడినపూలచెండ్లు తగ ♦ వట్టిగనుండనిగుండ్లురెప్పల
ల్లాడనికండ్లు చాలమధు ♦ రంబుగనుండనిపండ్లుయెప్పుడున్
బాడుగలేనిబండ్లు నినుఁ ♦ బ్రార్థనజేయని నోండ్లు దేలకా
పాడుమునన్ను భక్తజన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా ౩౫

ఉ. హారమురక్తికే సరుల ♦ యాచనసేయుటభుక్తికే యహం
కారముశక్తికే సుకృత ♦ కార్యముజేయుటముక్తికే సదా
చారముసూక్తికే యతివి ♦ చారములెన్నుటయుక్తికే పుర
స్కారముభక్తికే స్మృతివి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౩౬

చ. మదిగలవాడెయోగి బహు ♦ మాన్యతగల్గినవాడెత్యాగి సం
పదగలవాడెభోగి తను ♦ బాధలుబొందినవాడె రోగి యా
పదగలవాడెరాగి నిను ♦ బాడెడువాడెవిరాగి యాజమీ
సదమల చిత్తయోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా ౩౭

ఉ. వాసనపూలకే వివిధ ♦ వస్త్రములున్ సమకూరునూలుకే
బాసలుస్త్రీలకే ప్రజల ♦ పాలన జేయుటనాలుకేమనో
ల్లాసము మేలుకే పరుల ♦ రాజ్యము జేరుటబల్మిజాలకే
వాసవవంద్యదుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౩౮

చ. పనిగనలేనిచాన మృదు ♦ వాయువువీవని కాన దారుమ
గ్గనమును లేనిసాన నిర ♦ తంబు సుఖంబులు లేనికూనస
ద్వినయము లేని జాణజగ ♦ తించెలిబారెడువాన హీనమో
వనజదళాక్షదుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౩౯

ఉ. వైరము బల్మినే పరుల ♦ వశ్యము జేయుటకల్మినే సదా
చారము వేల్మినే జనుల ♦ సమ్మతిజేయుట చెల్మినే తప
స్సారము తాల్మినే పసిడి ♦ చాయలునొందుట మేల్మినే సుమీ
వారిజనాభ దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౪౦

చ. సరసము వాదుకే నిఖిల ♦ సంపదలున్నతిబాధకే కదున్
హారపము సాధుకేబరుల ♦ హాస్యము సేయవివాదకే ధనా
శరపణవేధకే సకల ♦ కావ్యము లెన్నుటగాధకే సుమీ
సరసిజనాభయాగమవి ♦ చారకద్వారక వేంకటేశ్వరా. ౪౧

చ. వ్రతములు దారుకే మదిని ♦ వాంఛలుదీరుట కోటికే మహా
మితములు మేలుకే పరుల ♦ మోహనగూర్చుట పేరుకే యసం
స్కృతములు నేరకే ధరన ♦ న్యాయమొనర్చుట నోర్వకే నయా
సతతగుణానుతిస్మృతివి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౪౨

చ. కొలుచుటలేక నేయుడుగ ♦ కోపము సేయుట నివ్వలేక నే
చెలువము కోకనేపగుల ♦ శీలము లెన్నుట లోర్వలేక నే

చెలిమియు లోకు నేయునుము ♦ చెందుట చాయల నగ్నికాక నే
జలజదళాక్ష యోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౪౩

ఉ. తైలములేని దీపమును ♦ తత్త్వవిహీనకలాపమున్ తప
శ్శీలములేని రూపము ప్ర ♦ సిద్ధియులేని ప్రతాపమున్ ర
ద్వేలతలేని కోపమును ♦ గనిగ చూడ నిరర్థకంబు మా
పాలితభక్త దుష్కృతవి ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౪౪

చ. హరుసములేని తిండి కవి ♦ కర్థులకియ్యని మొండి సుభ్రమై
పరగగలేని వెండి ప్రజ ♦ బాధలుపొందెడు కొండి లెస్సగా
నిసుసులులేనిబండి మది ♦ కింపుగజాలని పిండి వ్యర్థమో
సరసిజనాభ యోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౪౫

చ. రసములులేనియుంచె పది ♦ లంబుగవాడని బిందె ధాత్రిపై
యవ్వనములేనిబందె నిజ ♦ మైకినుపించనినిందె లెస్సగా
జననములేనిపిందె కృతి ♦ సత్త్వవిహీనునిబొందె యేలయో
సమసయకీర్తినాంద్రి సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౪౬

ఉ. అంటగరాని వేడి తరి ♦ యంటనిగొప్పలపాడి నిప్పుపై
సంటగబట్టపెడి పమ ♦ సంటసికైకుప్పవాడిహస్తమం
దంటనినాడి ధాత్రిలఘు ♦ వంటనివేడి నిరర్థకంబయో
బంటనుకావవయ్య జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౪౭

ఉ. కూటికిలేని బేరమును ♦ కూరిమిలేని ప్రచారమున్ బ్రదు
ల్మాటలులేని బీరమును ♦ మంత్రములేని తపోవిచారమున్
సాటికిలేని నైరమును ♦ చాలకవాటములేని ద్వారముఙ్
వాటముగాదు దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౪౮

ఉ. దారములేనిబంతి విశ ♦ దంబుగ వ్రాయని బంతియుక్ బలో
త్కారములేనిదంతి వెలి ♦ గారములేని సువర్ణకాంతి యా
ధారములేనిదొంతి నిను ♦ దల్వగ నిల్వని భ్రాంతి వ్యర్థమో
వారిజనాభ దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా ౪౯

చ. వెరపగుసంగరంబు పెను ♦ వ్రేలఘటించనియుంగరంబు పై
మెరయని బంగరంబు నడి ♦ మిక్కిలిగా ధరపైనదిరింగరం
దిరుగని బొంగరంబు జగ ♦ తింగొరగాదుగదయ్య అయ్యయో
పరమకృపాసముద్ర జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౫౦

ఉ. తేజములేనిచుక్క జగ ♦ తిం దెలిపొందనితిక్క ధాత్రిపై
వాజులులేనినక్క బల ♦ వంతముగక్కినపిక్క మిక్కిలిం
బోజములేనిబొక్క సమ ♦ యోచితవర్తనలేనియుక్క మేల్
గాజులపైనలక్క కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౫౧

ఉ. అంగనలేనిదిండు చతు ♦ రంగబలంబులు లేనిదండు స్త్రీ
సంగతిలేనిమొండు రుచి ♦ సారముదప్పినపండు సంతతో
త్తుంగములేనితండు తుల ♦ తూసికె కెక్కని గుండు బెండమో
సంగర రంగభమ సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౫౨

ఉ. ప్రోసని యేలికా సభల ♦ లోదిరుగాడుకూలి కాక్రియల్
గావనుమాలికా పయిని ♦ గప్పగజాలని ప్రేలికా వృథా
తావ్రలమాలికా మగని ♦ తప్పులనెన్నెడుబాలికా జగ
త్పావనమూర్తి దుష్కృత ని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౫౩

ఉ. మందములేనిగోడ కొర ♦ మాలినమానినవాడ ధాత్రిపై
యందములేనిమేడ నెల ♦ యంగనసౌఖ్యము లేనిక్రీడ శ్రీ

జైందని ప్రోడ ధాత్రిపై ♦ జెల్లనిమాడ నిరర్థకంబయా
చందనలిప్తదేహ సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౫౪

ఉ. కాయనిమాను పౌరుషని ♦ కాయము జెందనిమేను బంధనో
పాయములేని బోను నన ♦ పాయము పంటకు రానిచేను వి
శ్రేయములేనిదాను ప్రచ ♦ రింపగజాలనిమౌన దేల కం
జాయతనేత్ర యాగమ ♦ విచారక ద్వారక వేంకటేశ్వరా. ౫౫

చ. కరుణయులేనిమాత పతి ♦ కార్యమొనర్చనిదూత పాకసం
స్కరణము లేనిమేత యుప ♦ కారము జేయనిచేత మాటకు
న్నెరిగురిలేనిదాత మది ♦ నెయ్యముదప్పినభ్రాత యేలభా
స్కరకులవార్ధిచంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౫౬

ఉ. భూపినుతా విరోధమును ♦ బూనినవాని తోయాచకాళితో
పావకుతోదురంత మను ♦ పానులతోబర భామతోడుతఁ
జావును జేరు నాను సర ♦ సత్యములాడుటగాన కూడదో
[illegible]జరూప దుష్కృతని వారక ద్వారక వేంకటేశ్వరా. ౫౭

ఉ. పారములేనితుష్టి కడు పారభుజింపని పుష్టి ధర్మ సం
చారము లేనిముష్టి ప్రభు సత్యము చాలని సృష్టి కర్మ సం
స్కారము లేనియిష్టి నిను గన్గొనజాలనిదృష్టి నష్టిని
ష్కారణమైనగోష్టి కొర గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౫౮

ఉ. సత్యము లేనివేల్పు సతి సౌఖ్యము దప్పినవల్పు మిత్రదాం
పత్యము లేనిపొల్పు గడ బాధన జేయనితల్పు దేహికే
నిత్యముగానిబల్పు నిను నెమ్మదిదల్పనితల్పు ముక్తిసాం
గత్యము లేనికొల్పు కొర గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౫౯

చ. ఎసయగ లేనిజాడు తన ♦ యిష్టముదప్పినవాడు మాటవా
సినిగన లేనిగోడు సతి ♦ శీలమెరుంగనివానిజోడు స
జ్జనులకుజేయుకీడు నిను ♦ సన్నుతిసేయనివాడు వ్యర్థమో
వనజదళాక్ష దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౬౦

చ. చెలువము లేనికోక తన ♦ చేకొనమాలినమూక వానకుం
నిలువగరానిపాక యపు ♦ నేస్తముజాలనిపోక మనిత్రో
నలరెడు రాక నాపదల ♦ కక్కరిమాలినమూక వ్యర్థమో
జలజదళాక్ష యోగమని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౬౧

చ. గరిడీయు లేనిసాము నిను ♦ గన్నులజూడనిమోము తానక
స్మరణము లేనిజాము తొలి ♦ జన్మమునోచనినోము చంద్రికల్
మెరయనిసోము డెన్న వెల ♦ మింగొరగాదు గదయ్య అయ్య భా
స్కరకులవార్ధిచంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౨

చ. పొడిపొడిసేయుముద్ద తెలు ♦ పుగ గనుపించనిసుద్ది రెంటిసం
దెడలినయద్ద భూపతి స ♦ హించని మిక్కిలిపద్ది మీదనా
దుడుకుపడి పెద్ద దేవనిను ♦ యూకొనజాలనిగద్ది యేల పా
పడగను నేలవయ్య జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౬౩

ఉ. పాడియు లేనియావు బుధ ♦ సన్నము జేరగ లేనితావు సిన్
గూడగ లేనిచావు ప్రతి ♦ కూలతగల్గినచెల్వరేవు బల్
పోడిమిలేనిమావు బలు ♦ పుంగసజాలనిలావు వమ్మనీ
వాడనుకావు దుష్కృతని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౬౪

చ. పరుసము లేనికొండ పరి ♦ పాలన దప్పినబండ నిత్యముల్
సిరిమరిలేనియొండు చెడి ♦ చిత్రము నొందనిబండ మిక్కిలిన్

విరియగలేనిదండ పది ♦ వేలుఘటింప నతండదేల భా
స్కరకులవార్ధిచంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౫

చ. పదునుగలేనికత్తి కడు ♦ బల్మియుజాలనిహత్తి వాయువుల్
చెదరనతిత్తి యూతమగు ♦ చేతికిజాలనిసుత్తి సౌఖ్యమే
యదనునలేనివృత్తి భవ ♦ దంఘ్రులమోపనినెత్తి కత్తయో
సదమలకీర్తిసాంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౬

చ. వరుసగలేనికూర్పు నిను ♦ వర్ణనసేయనినేర్పు మిక్కిలిన్
హరసములేనితీర్పు తన ♦ కాపదగూర్చెడువానిచేర్పు రెం
పరయగలేనితార్పు మరి ♦ వ్యర్థముసుమ్మి తలంచినాడ భా
స్కరకులవార్ధిచంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౭

చ. ఇదలినయూతపట్టు తన ♦ యింటనునిల్వనిగుట్టు దీపిగా
నోదువనిచుక్కబొట్టు తను ♦ నూనకెత్తిననతిట్టు పద్యముల్
జదువనిభట్టు దేవనిను ♦ సన్నుతిచేయనివాఙ్మబ్రష్ట యో
సదమలకీర్తిసాంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౮

ఉ. మేయుగరానిపూరి పతి ♦ మేలుసహించనినారి వంశగా
త్రోయనిభేరి హారిగణ ♦ ముల్ వెలిబారెడువారి పుణ్యసం
శ్రేయములేనిదారి తన ♦ చేతనులేనికటారి యేల కం
జాయతపత్రనేత్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౬౯

చ. ముదముగలేని చోద్యములు ♦ మూలమెరుంగని భేద్యముల్ శుభ
ప్రదములులేని వాద్యములు ♦ భక్తియులేని నివేద్యముల్ సభన్
జదువనిపద్యముల్ బుడమి ♦ శాస్త్రవిహీనుని వైద్యముల్ వృథా
సదమలకీర్తిసాంద్ర సువి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౭౦

ఉ. పెక్కుములేని సాక్షులును ♦ నిన్నుఁదలంపని భిక్షువుల్ గడున్
దిక్కునులేని కుక్షులును ♦ దీప్తివహించని చక్షులుల్ వెసం
మక్కువలేని పక్షులును ♦ మానినిలేని విచక్షులేలయో
చక్కని కీర్తిసాంద్ర సుధి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౧

ఉ. నీమములేని మంత్రములు ♦ నిష్ఠవహించని తంత్రముల్ జన
స్తోమములేని యంత్రములు ♦ సుస్థితిలేని స్వతంత్రముల్ వృథా
తామరసాయతాక్ష మధు ♦ దానవ శిక్షవి నీలనీరద
శ్యామ గుణాభిరామ సుధి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౨

చ. నిలువనిబొంకు భూపతుల ♦ నెయ్యముదప్పినమంకు శ్వేత సం
కులమునులేనిసంకు సను ♦ కూలముదప్పినరంకు మానసా
కులమునులేనిజంకు నిను ♦ గోరి భజింపకపొంకు వ్యర్థమో
జలజదళాక్ష యోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౩

ఉ. మేరయులేనియాస సభ ♦ మెచ్చనివిద్యప్రయాస యగ్ని సం
స్కారములేనిపూస జన ♦ సమ్మతిదప్పినబాస చొక్కపుం
దారములేనిపూస సుకృ ♦ తంబుగచింపనిప్రాస మోసమో
వారిజనాభ దుష్కృతవి ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౨౪

చ. నెరిగులేనిబొట్టు తన ♦ నేరమికొట్టినకొట్టు మాట నా
సెరుగనివానితిట్టు నెల ♦ మేకులగట్టినగట్టు పాదముల్
నిరుపగలేనిపట్టు నిను ♦ నెమ్మది దల్వనిగుట్టు వ్యర్థముల్
సరసిజనాభ యోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౫

ఉ. తీరువలేని పత్రములు ♦ దీప్తివహించని నేత్రముల్ మహో
దారములేని గోత్రములు ♦ భద్రములేనిచరిత్రముల్ గడుం

నేరుపులేని సూత్రములు ♦ నీన్ గనజాలని క్షేత్రముల్ వృథా
వారిజనాభ యుష్కృతి ని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౨౬

ఉ. నాడెము లేని రూక జన ♦ నంబు సహింపని మూక మక్కువల్
గూడని రాకె నెమ్మదికి ♦ గోరిక జెందని పోక శబ్దముల్
పడగ లేనిటీక విన ♦ వేడుక నొందని రూక నెంటిగా
నాడుమేక యొదుకని ♦ వ్యర్థము ద్వారక వేంకటేశ్వరా. ౨౭

ఉ. చొక్కము లేని సత్యములు ♦ సొంపు కలంపని నృత్యముల్ గడుం
మక్కువ లేని భృత్యులు ♦ మన్మనసుంగని కృత్యముల్ వెసన్
దిక్కులు లేని పైత్యములు ♦ చిరులు మెచ్చని స్తుత్యముల్ వృథా
చక్కులు లేల యాగము వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౮

చ. పలుపురతోటి యల్కబలు ♦ పల్కులు బల్కని చిల్కవస్త్రసం
కలితము లేని మొల్కసుఖ ♦ ముల్లని మ్రోయనిగిల్క కంటిలో
పాల గెడు సట్టినల్క పుర ♦ మింగొరగాను గదయ్య అయ్యయో
జలజదళాక్ష యోగము వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౨౯

ఉ. పిత్తము లేని మోజు నిను ♦ వేడ్కభజింపని రోజు మిక్కిలిం
సత్తువ లేని రాజు దృఢ ♦ సత్వము లేని తరాజు చేతికిన్
గుత్తము లేని గాజు నృప ♦ కోటినుతింపని తేజు మొత్తమై
కత్తులు లేని పౌజు కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౩౦

ఉ. గాజులు లేని చెయ్యి బహు ♦ గా జలమూరని నుయ్యి యూదిసం
రాజని పొయ్యి యింటి దరి ♦ రాగలనష్టము నొయ్యి నిత్యమున్
భోజన కాలమందు సరి ♦ పోని నెయ్యి నిరర్థకంబయా
రాజిత ద్వారకాపుర వి ♦ రాజిత ద్వారక వేంకటేశ్వరా. ౩౧

ఉ. మాసినచీర రోత కొం ♦ మాలినమానిసిపేరె రోత తా
జేసినపోరె రోత నిను ♦ చింతనిసేయనినోరె రోత మే
ల్బాసినయూరె రోత చెడి ♦ పాసినపాళముతీరె రోత యా
భాసురకీర్తి మప్పృత ని ♦ వారిక ద్వారక వేంకటేశ్వరా. ౨౨

ఉ. కాసులుగొన్న మోసమగు ♦ గాంతలగన్న ఘనంబు మోసమా
భాసలుగొన్న మోసమగు ♦ పాతలుగొన్న ఫణంబు మోసమా
రాసులుగొన్న మోసమగు ♦ రాజులుగొన్న ఘనంబు మోసమో
భాసురకీర్తిసాంద్ర అసు ♦ వారిక ద్వారక వేంకటేశ్వరా. ౨౩

ఉ. ముప్పునసప్పుచేటు ముది ♦ ముంపకు మొంపగుకొప్పుచేటు చా
చప్పనియుప్పుచేటు తిన ♦ సమ్మతిదప్పినదోటుచేటు తా
జెప్పినముప్పుచేటు సరి ♦ చేతను బాణముద్రిప్పచేటు యా
చప్పని మాటలేల సుమి ♦ వారిక ద్వారక వేంకటేశ్వరా. ౨౪

ఉ. కోపము సర్పజాతికిని ♦ రూపము మిక్కిలి విప్రజాతికిన్
దాపము వేశ్యజాతికిని ♦ విత్తము నుత్తమ వైశ్యజాతికిన్
ద్వేషము పాపజాతికిని ♦ దృష్టము మిక్కిలి నష్టజాతికిన్
భాషలుమాకు మీకేలు ♦ బాగుగ ద్వారక వేంకటేశ్వరా. ౨౫

ఉ. పుంటికి నూనెమేలు సతి ♦ పుణ్యశరీరికి జ్ఞానిమేలు బ
ల్వంటికి కాచుమేలు చల ♦ పాదికి మిక్కిలి మాటమేలు శ్రీ
చంటికికూనమేలు దగు ♦ సస్యముకెప్పుడు వానమేలు నీ
బంటను కావవయ్య జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౨౬

ఉ. లంజకుపిల్లచేటు పస ♦ రాసకు మిక్కిలి గుల్లచేటు కా
లుంజకు లొల్లచేటు బుధ ♦ కుంజరుమాటకు గల్లచేటు బ

ల్పించకుడు దొల్లు చేయు తన ♦ పేరుచకొట్టిన కోట్లు చేటయూ
కంజవిలోచనా భువన ♦ కారక ద్వారక వేంకటేశ్వరా. ౮౭

ఉ. సోగలు లేని కన్నులును ♦ సొంపు కలంపని చన్నులున్ సదా
భాగులు లేని పన్నులును ♦ పైరుసవిత్తులు లేని వెన్నులున్
త్యాగము లేని మన్నులును ♦ న్యాయము దప్పిన తన్నులున్ దయా
సాగర వ్యర్థమయ్యె సుమి ♦ తారక ద్వారక వేంకటేశ్వరా. ౮౮

ఉ. క్రేపులు లేని గొల్ల బ్రతు ♦ కేమి జాలని కొల్ల గోడపై
రూపము లేని వెల్ల ధర ♦ లోజనులాడెడు కల్ల యెప్పుడున్
ఏపును లేని పిల్ల బల ♦ హీనుని కబ్బిన ముల్ల మిక్కిలిన్
కాపును లేని ఖిల్ల కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౮౯

చ. ఇలసరి లేని మచ్చు తన ♦ యేలిక కన్నను హెచ్చు వానకుం
నిలువని గచ్చు భూపతుల ♦ నెయ్యము దప్పిన మెచ్చు ధైర్య సం
కలితము గాని మచ్చు కొర ♦ గాదుర సాధుజనైకమిత్ర యు
త్పలదళనేత్ర భక్తజన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౯౦

ఉ. కట్టడ లేని పల్లె తన ♦ చేతను ఇవ్వని ముల్లె మిక్కిలిన్
దట్టము గాని వల్లె సత ♦ తంబును పూయని మల్లె రాజు చే
పట్టని పల్లె దేవ భవ ♦ బంధవిమోచన వ్యర్థమయ్యె చే
పట్టుము నన్ను సుకృతని ♦ తారక ద్వారక వేంకటేశ్వరా. ౯౧

ఉ అన్నము లేని ప్రాణములు ♦ వ్యర్థము గాని పురాణముల్ సదా
జన్నము లేని కోణములు ♦ సత్యము లేని ప్రమాణముల్ తుదన్
సన్నము లేని ఘ్రాణములు ♦ సాధ్యము సేయని బాణమేల యా
పన్న శరణ్య గణ్య జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా ౯౨

ఉ. నేరములేనిశిక్ష తన ♦ నేర్పువహించనిరక్ష దేవ భం
డారముపైనపేక్ష జగ ♦ డానకులోనగుభిక్ష యగ్నిసం
స్కారములేనిదీక్ష కడ ♦ కందుదిముట్టనికక్ష వ్యగ్రమో
వారిరుహాక్ష దుష్కృత ని ♦ వారక ద్వారక వేంకటేశ్వరా. ౯౩

ఉ. మూలికిలేనితిప్ప కను ♦ మోడ్చువహించనిరెప్ప నీటిపై
దేలనితెప్ప మేలు జగ ♦ తింపిలశిల్లని గొప్ప జంటగా
బాలికలేనియప్ప ధర ♦ పాలగులప్ప నిర్ధకంబయా
బాలముకుంద భక్త జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౯౪

ఉ. సానికిమెప్పులేదు పర ♦ సానకు నెంచునరిప్పలేదు శా
స్త్రానకు దప్పులేదు దొర ♦ సానికి నెప్పుడు గొప్పులేదు స
న్మానికినప్పులేదు కరు ♦ ణారసపూరం విహారభక్తర
క్షానిపుణుండ యోగమ వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౯౫

ఉ. స్త్రీలకుకొప్పురూపు కురు ♦ చిలకుదంతపుకప్పురూపు దం
తాలకు కప్పురూపు పర ♦ దాలకుగోడలచొప్పురూపు శా
స్త్రాలకు మెప్పురూపు గుణ ♦ సాగరసాధుజనైకబృంద గో
పాలముకుంద భక్త జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౯౬

చ. ప్రణవములేని నాదమును ♦ బల్మియులేని వివాదముల్ లస
త్ఫణితయులేని వేదము శు ♦ భంబులులేని ప్రమోదముల్ మహా
ఘణములులేనిజూదము ప్ర ♦ పన్నతలేనిప్రసాదమేల యా
ప్రణుతసురేంద్రభక్త జన ♦ పాలక ద్వారక వేంకటేశ్వరా. ౯౭

చ. కొలకును రానికుంచమును ♦ కుద్వగజాలని యట్టికించముల్
పలువురిచేతి లంచమును ♦ పండగజాలని యట్టిమంచముల్

దెలియని యీ ప్రపంచమును ♦ శ్రీనిధికిం గొరగాదయయ్యె యో
జలజదళాక్ష యోగమవి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౯౮

ఉ. కప్పకుగంతులెన్న తన ♦ కాన్పుకు మిక్కిలి సంతులెన్న పా
తప్పకురంతులెన్న నెల ♦ యాంధ్రకుజొప్పగుతంతులెన్న వా
తప్పకు వంతులెన్న తన ♦ తప్పకు మిక్కిలిగొంతులెన్నయా
చప్పనిమాటలేల సుధి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౯౯

ఉ. గందములేల గాడిదకు ♦ గంపెడుబూడిదగాక యత్తరుల్
పందికినేల మిక్కటపు ♦ పంకమెగాక దివాంధపక్షికిన్
గొందియెగాకనేల వెలు ♦ గుల్ చెడువానికిసత్కథాసుధల్
మందసుఖంబులేల చెడు ♦ మార్గమెగాకిల వేంకటేశ్వరా. ౧౦౦

చ. మిరియములేనికూర యును ♦ మెచ్చులెరుంగని వారియీవియున్
గరగరగానిభోజనము ♦ కన్నులపండువుగాని రూపమున్
మురిపెములేని యౌవనము ♦ మోహములేని లతాంగికూటమిన్
సరసులకింపుగావు జల ♦ జాక్షుడ ద్వారక వేంకటేశ్వరా. ౧౦౧

ఉ. మచ్చికలేనిచోట నను ♦ మానమువచ్చినచోట మెండుగా
గుచ్చితులున్నచోట గుణ ♦ కోవిదులుండనిచోట విద్యలన్
మెచ్చనిచోట రాజు గరు ♦ ణించనిచోట వివేకులుందురో
అచ్చట మోసమంద్రు సుగు ♦ ణాకర ద్వారక వేంకటేశ్వరా. ౧౦౨

చ. ఎనయగసానుదంట జల ♦ మింతయునిల్వనిపాడుగుంట నీ
చునకుబదార్థముంట తను ♦ జూచిసహింపని యారనుంట లే
గనియెనుచేనిపంట వెస ♦ నాకటి కందనివంట మంట కా
జనకసుతాభిరామ బుధ ♦ సన్నుత ద్వారక వేంకటేశ్వరా. ౧౦౩

చ. పిలువనికూటికిం జెతల ♦ బెట్టుభరావరు డేలుపీటికిన్
జలములు లేని యేటికిని ♦ సారెకుబంధువులున్న చోటికిన్
పలువురితోటిపోటికి న్న ♦ పాలురసాటికి బోవరాదయా
జలజదళాక్షుయాగమ వి ♦ చారక ద్వారక వేంకటేశ్వరా. ౧౦౪

ఉ. తంత్రులు లేనివీణయును ♦ దానము రాగము లేని గీతమున్
మంత్రులు లేని రాజ్యము స ♦ మానము లేనటువంటి వియ్యమున్
మంత్రము లేని సంధ్యయును ♦ మానము లేని తపంబు వేద వి
స్తంత్రము లేని యాగము వృ ♦ థాకద ద్వారక వేంకటేశ్వరా. ౧౦౫

ఉ. వాసన లేనిపువ్వు బుధ ♦ వర్గము లేనిపురంబు భక్తి వి
శ్వాసము లేనిభార్య గుణ ♦ వంతుడుగాని కుమారుడున్ సదా
భ్యాసము లేనివిద్య పరి ♦ హాసము లేని ప్రసంగవాక్యముల్
గ్రాసము లేనికొల్వు కొర ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౧౦౬

ఉ. అంగన లేనియిల్లు చతు ♦ రంగ బలంబులు లేని రాజు ని
స్సంగుడుగానిమౌని జన ♦ సమ్మతి లేని ప్రధాని పోత్తుగా
బంగరు లేని రత్నమును ♦ భాగ్యము లేని నరుండు స్త్రీలకుం
ముంగరలేని భూషణము ♦ మోదమ ద్వారక వేంకటేశ్వరా. ౧౦౭

చ. వినయము లేని విద్యయు వి ♦ వేకము చాలని దేశికత్వమున్
సనయుడుగాని పండితుడు ♦ సౌఖ్యమునీయగ లేని గానమున్
కనుగవకింపుగాని సతి ♦ గాంచగ సేవము బుట్టునొగెతయున్
గనికరమూనలేని మది ♦ గాదుర ద్వారక వేంకటేశ్వరా. ౧౦౮

ఉ. అంబువులేనియూరు మది ♦ యందునదేకువలేనిపోరు చ
క్రంబులులేనితేరు ధన ♦ రాసులులేని కొఠారు మంచి వ
స్త్రంబులులేనిపైరు రుచి ♦ జాలకనుండెనుచారు నీదు నా
మంబనలేనికోరు ధర ♦ వ్యర్థము ద్వారక వేంకటేశ్వరా (౧౦౯)

ద్వారక వేంకటేశ్వర శతకము సంపూర్ణము.

ఇది నియోగులు, కాశ్యపగోత్రులు, కామయామాత్యజులునగు
నరసింహ కవిగారిచే రచియింపఁబడి, కృష్ణాజిల్లా
యేలూరు కొండగుంటవారి నాగభూషణము
గారిచేఁ బ్రకటింపఁబడియె.

మంగళంమహా.

శ్రీ శ్రీ శ్రీ
శ్రీ.

ప్రకటనపత్రిక.

కోటిఫలి । సిద్ధిజనార్దన పాపమర్దనా॥ యను మకుటముగల శతకమెవ్వరైనను నాకంపినచో నీశతకమునకెనే యచ్చువేయించి ప్రచురింపఁ జేసెదను.

పైశతకమందలి పద్యములు నాకులభించిన నాలుగు
పద్యము లిందచ్చొత్తించినాఁడను.

చ. పికములు లేనితోట కరి ♦ బృందవిహారము లేనికోట బల్
సుకవులు లేనిపేట శ్రుతి ♦ సొంపుగఁ బెంపఁగరానిపాట డాం
బికమతినాడుమాట నిను ♦ నేటిభజింపనిపూట రిత్తనై
చ్ఛికబహూనాట కోటిఫలి ♦ సిద్ధిజనార్దనపాపమర్దనా. ౧

చ. ఫలములు లేనిచెట్టు వర ♦ పాదపషండము లేనిగట్టు ని
శ్చలమతిగానియొట్టు నవి ♦ చారముగా శపించుతిట్టు ని
ర్మలమతిదావకీన గృహ ♦ మార్గము మెట్టని మెట్టు వ్యాఘ్రమో
చెలువలపట్టు కోటిఫలి ♦ సిద్ధిజనార్దన పాపమర్దనా. ౨

చ. సరెరుచి లేనివంట నవ ♦ సారసషండము లేనిగుంట ఘ్రాం
కరణము లేనిగంట పలు ♦ గాకులపాలై స్వానుభూతికై
బెరుగనిచేనిపంట మిము ♦ బేర్కొని మ్రొక్కనిచేయిడంట చె
చ్చెరవృథలంట గోటి ఫలి ♦ సిద్ధి జనార్దన పాపమర్దనా 3

ఉ. రచ్చకురానిపంద రుచి ♦ రంబుగ గోపతి లేనిమంద వే
హెచ్చుగ సర్వసస్యములు ♦ యేపునబండని యూటబంద యూ
నిచ్చలుపూజసల్పి నిను ♦ నేర్పునగొల్వనిమేను బొంద యా
చెచ్చెరడింద కోటిఫలి ♦ సిద్ధిజనార్దన పాపమర్దనా. ౪

శ్రీ దశరథ కుమార శతక రామాయణము

SL no. 567

13528